


కామ్రేడ్ మూరగుండ్లకు కన్నీటి వీడ్కోలు

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 18 డిసెంబరు , 2025 | పేజీలు : 04

# ప్రశాంతంగా ఎన్నికలు

**ఉదయం 11 గంటల వరకు జిల్లాలో 60.13 శాతం పోలింగ్ నమోదు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్**



**ప్రజాపక్షం/గరిడేపల్లి/నేరేడుచర్ల/పాలకవీడు:** మూడో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఓటర్లందరూ త్వరగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ కోరారు. బుధవారం గరిడేపల్లి మండలం పోనుగోడు, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల, పాలకవీడు, కల్మెట్ తండా, గుండ్లపాడు, రాఘవపురం, ఎంపిపిఎస్ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడో విడత కింద జరిగే పంచాయతీ ఎన్నికలు 124 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు, 1061 వార్డు సభ్యుల ఎన్నిక కోసం 1176 పోలింగ్ కేంద్రాలలో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు జిల్లాలో 60.13 శాతం పోలింగ్ నమోదయిందని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో నిషేధిత ఆంక్షలు అమలులో ఉంటాయని, ఓటు వేసిన వారు అలాగే వాహనాలు పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండకుండా చూసుకోవాలని పోలీసులకు సూచించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు పూర్తవుతుందని అప్పటికే ఎవరైనా పోలింగ్ కేంద్రం ప్రాంగణంలో క్యూలైన్‌లో నిల్చోని ఉంటే వారికి టోకేన్ జారీ చేసి ఓటు వేయుటకు అవకాశం కల్పించడం జరుగుతుందని, పోలింగ్ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కౌంటింగ్‌కు అధికారులు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. పొనుగోడు గ్రామపంచాయతీ పరిధిలో 14 వార్డులలో మొత్తం 5161 ఓట్లు ఉన్నాయని, ఉదయం 11 గంటల వరకు 55 శాతం పోలింగ్ నమోదైందని, అలాగే గరిడేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 14 వార్డులలో 4602ఓట్లు ఉన్నాయని, ఉదయం 11 గంటల వరకు 53శాతం పోలింగ్ నమోదైందని, దిర్శించర్లలో 12 వార్డులలో 3326 ఓట్లు ఉన్నాయని ఉదయం 11 గంటల వరకు 52శాతం పోలింగ్ జరిగిందని, పాలకవీడు గ్రామ పంచాయతీ పరిధిలో 8 వార్డులలో 1240 ఓట్లు ఉన్నాయని 11 గంటలకు 56శాతం నమోదైందని, కొమటికుంట గ్రామ పంచాయతీ పరిధిలో 8వార్డులలో మొత్తం 762 ఓట్లు ఉన్నాయని, ఉదయం 11 గంటల వరకు 69శాతం నమోదైందని, కల్మెట్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో 8 వార్డులలో 1240 ఓట్లు ఉన్నాయని ఉదయం 11 గంటలకు 70శాతం నమోదైందని అన్నారు. కలెక్టర్ వెంట వ్యయ పరిశీలకులు హుస్సేన్, ప్రొహిబిషన్ డిప్యూటి కలెక్టర్ రవితేజ, తహసిల్దార్లు స్రవంతి, సైదులు, కమలాకర్, ఆర్వోలు శ్రీనివాసచారి, ప్రభాకర్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, రషీద్, వీరారెడ్డి, సత్యనారాయణ, మస్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌లో రైళ్ల హాల్టింగ్ కోసం రైల్వే మంత్రికి ఎంపి వినతి



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** భువనగిరి సమీపంలో ఉన్న బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రధాన రైళ్లకు హాల్ట్ కల్పించాలని భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. బుదవారం ఢిల్లీలో మంత్రిని కలిసిన ఎంపీ, ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. బొమ్మాయిపల్లి హాల్టింగ్ స్టేషన్‌గా ప్రకటించాలన్నది ఆ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ అని ఆయన ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సికింద్రాబాద్ నుంచి నడికుడి మీదుగా గుంటూరు వెళ్లే రైళ్లకు బొమ్మాయిపల్లి ముఖ్యమైన జంక్షన్ అయినప్పటికీ, ప్రస్తుతం అక్కడ ఏ ప్రధాన రైలుకూ హాల్ట్ లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ వివరించారు. బొమ్మాయిపల్లి స్టేషన్ భౌగోళిక ప్రాధాన్యతను వివరిస్తూ, ఈ స్టేషన్‌కు అతి సమీపంలోనే ప్రతిరోజూ సుమారు లక్ష మంది భక్తులు సందర్శించే స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఉందని ఎంపీ పేర్కొన్నారు. దీనితో పాటు బీబీనగర్ ఎయిమ్స్ కేవలం 8 కిలోమీటర్ల దూర ంలోనే ఉందని, యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కూడా దగ్గరలోనే ఉందని గుర్తు చేశారు. ఇక్కడ రైళ్లకు స్టాపింగ్ సౌకర్యం కల్పిస్తే భక్తులు, రోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉం టుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటు చేనేత, వస్త్ర వ్యాపారం మరియు వ్యవసాయ మార్కెటింగ్ రంగాలకు ఊతం లభిస్తుందని తెలిపారు. రైళ్ల హాల్టింగ్‌తో పాటు బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునీకరించి, ప్రయాణికుల కోసం మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఎంపీ కోరారు. స్టేషన్‌లో వెయిటింగ్ హాళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి వసతి, రిటైల్ స్టాళ్లు మరియు వాహనాల పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా, రైల్వే శాఖకు కూడా అదనపు ఆదాయం సమకూరుతుందని ఆయన వివరించారు. భువనగిరి స్టేషన్‌పై ఒత్తిడి తగ్గించడానికి, ప్రజల సౌకర్యార్థం బొమ్మాయిపల్లి తక్షణమే రైళ్ల హా ల్టింగ్‌కు చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి రైల్వే మంత్రిని కోరారు.

## ఫలితాల ప్రకటనలో జాప్యం వద్దు

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన నల్లగొండ జిల్లా కలెక్టర్**




# దళారులకే పత్తి స్లాట్ బుకింగ్

**సహకరిస్తున్న సిసిఐ మిల్లు సిబ్బంది**

**రైతులకు స్లాట్ బుక్ కాకపోవడంతో దళారులకు అమ్ముకుంటున్న వైనం...**

**అర్థం గాని కిసాన్ యాప్ సేవలు. అయోమయంలో రైతులు.....**




**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలో రైతుల పండించిన పత్తి పంటను కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరతో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల కు మద్దతు ధర చెల్లించి పత్తిని కొనుగోలు చేస్తుంది. దళారి వ్యవస్థను అరికట్టేందుకు ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం కిసాన్ యాప్ అనే కొత్త యాప్ ను సృష్టించి ఆ యాప్ లోనే రైతులు పండించిన పత్తి పంటను సెల్ ఫోన్ లో కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఆ యొక్క యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని అమ్ముకునేలా కొత్త నిబంధనలు తీసుకువచ్చారు. ఇదంతా బాగానే ఉన్నా కొంతమంది రైతులు తమ దగ్గర స్మార్ట్ ఫోన్లు లేక పత్తి అమ్ముకునేందుకు నానా తంటలు పడుతూ. ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి పత్తిని అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. స్లాట్ బుకింగ్ విషయంలో సమయపాలన లేకుండా సీసీఐ అధికారులు తమ ఇష్టను సారంగా స్లాట్ బుకింగ్ సేవలు విడుదల చేస్తున్నారని రైతుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి తోడు సీసీఐ సిబ్బంది మిల్లర్లు ఏ టైం కి స్లాట్ ఓపెన్ చేసే సమయాన్ని దళారులకు చెప్పు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి గత వారం రోజులుగా కొంతమంది రైతులు పత్తిని అమ్ముకునేందుకు స్లాట్ బుకింగ్ సేవలు లభిస్తలేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొంతమంది రైతులు చేసేదేమీ లేక దళాలకే పత్తిని అమ్ముకుంటూ రైతుకు సంబంధించిన ధ్రువపత్రాలను సైతం ఇచ్చి పత్తిని అమ్ముకుంటున్నారు. రైతులకు కానీ స్లాట్ బుకింగ్ దళారులకు ఎందుకు అవుతున్నాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రైతులకు మేలు జరిగేలా స్లాట్ బుకింగ్ సేవలు అందజేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**స్లాట్ బుక్ కావట్లేదు**

**తిరుపారి కృష్ణయ్య రైతు ఎలగలగూడెం**



నాకున్న 10 ఎకరాలలో పత్తి పంటను సాగు చేశాను పత్తిని అమ్మాలంటే స్లాట్ బుక్ చేసుకోవాలని రూల్ ఉండడంతో నాకు చదువు రాక ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ఒకసారి 30 క్వింటాళ్ల పత్తిని అమ్ముకున్నాను మిగతా పత్తిని అమ్ముకునేందుకు గత 12 రోజులుగా స్లాట్ బుక్ చేసుకుందామంటే స్లాట్ బుక్కు కావట్లేదు. సీసీ అధికారులు ఏ సమయానికి స్లాట్ ఓపెన్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. దళారులు మాత్రం ప్రతిరోజు పత్తిని మిల్లులలో పత్తిని అమ్ముకుంటున్నారు.





## నాడు భార్యలు.. నేడు భర్తలు

### నాగిరెడ్డిపల్లి, సిరివెణికుంటలో గెలుపొందిన భర్తలు...

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ స్థానం 2019లో జనరల్ మహిళగా రిజర్వేషన్ అయ్యింది. గ్రామానికి చెందిన జక్కా కవితరాఘవేందర్ రెడ్డి బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి 125 ఓట్లతో విజయం సాధించారు. ప్రస్తుతం 2025లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్ జనరల్ అయ్యింది. జక్కా రాఘవేందర్ రెడ్డి పోటీ చేసి సమీప అభ్యర్థి పై 62 ఓట్ల తేడాతో సర్పంచ్‌గా గెలుపొందారు.

నాడు భార్య, నేడు భర్త...

2019లో మండలంలోని సిరివెణికుంట గ్రామం నూతనంగా గ్రామ పంచాయతీగా ఏర్పడింది. మొదటి సారి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీ మహిళ రిజర్వేషన్ కాగా గ్రామస్తులు అందరు కలిసి పడాల అనిత వెంకటేశ్వర్లును ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ప్రస్తుత 2025లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానం జనరల్ రిజర్వేషన్ ఆయింది. దింతో పడాల వెంకటేశ్వర్లు ఎన్నికల్లో పోటీ చేసి 100 ఓట్ల మెజారిటీతో సమీప అభ్యర్థి పై గెలుపొందారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చకూడదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉపాధిహామీ చట్టాన్ని మార్చకూడదని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరుశురాములు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూమి లేక రోజువారి పని దొరకని పరిస్థితుల్లో అనేక మంది పేదలు ఆకలితో అలమటిస్తూ పని దొరకని పరిస్థితుల్లో పట్టణాలకు వెళ్లిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకోని అప్పటి యుపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోరాటాలు చేస్తే ఉపాదిహామి చట్టం వచ్చిందని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఈ చట్టాన్ని మార్చి ఒక స్కీం కిందకు తీసుకొస్తే అనేక మంది పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇట్టి ఆలోచనను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. లేనట్లయితే అందర్ని కలుపుకోని ఉద్యమిస్తామన్నారు.

## హృదయపూర్వక శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/యాదాద్రి** : గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడత విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగాఎన్నికల అధికారులకు, సిబ్బందికి ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో మీరు చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం ప్రశంసనీయం అని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో మీ సేవలు అమూల్యమైనవి భవిష్యత్తులో కూడా ఇలాంటి బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు.

## రూ.8500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/వలిగొండ** : విద్యార్థులకు రావాల్సిన రూ.8500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వలిగొండ హై స్కూల్ నుండి చౌరస్తా వరకు ర్యాలీగా అనంతరం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ర్యాగ అరుణ్ ఆదేశానుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ, డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్ల మనీల్ పాల్గొన్నారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని, సంక్షేమ హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోళ్ల ఐలయ్య, ఉదయ్, మచ్చేందర్, చింటూ, మచ్చేస్, శ్రీలత, శ్రీలక్ష్మి , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో సదరం క్యాంప్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సదరం క్యాంప్ నిర్వహించే అనుమతిచ్చినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటివరకు వైద్య విధాన పరిషత్ నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలోనే సదరం క్యాంప్ నిర్వహించి దివ్యాంగులను మెడికల్ బోర్డు పరీక్షించి ధృవీకరణ పత్రాలు జారీ చేసేవారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని దివ్యాంగులు నల్లగొండ జిల్లా కేంద్రం ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులో హాజరై ధృవీకరణ పత్రాలు పొందేవారు. అదేవిధంగా రెన్యూవల్ కూడా చేసుకునేవారు. మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈ అవకాశం కల్పించడంతో వ్యయప్రయాసలు తగ్గింది. దివ్యాంగులకు మేలు జరుగుతుంది. పుట్టుకతో ఉండే దివ్యాంగులు కాకుండా ప్రమాదాల భారిన పడి వైకల్యం పొందిన వారు నల్లగొండకు వెళ్లి మెడికల్ బోర్డు ముందు హాజరైతేనే సర్టిఫికెట్లు ఇచ్చేవారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈ సౌకర్యం కల్పించినందున దివ్యాంగులకు నల్లగొండకు వెళ్లే బాధ తప్పనుంది. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యులున్నందున సూపరింటెండెంట్, డాక్టర్ల బృందం పరీక్షించి ధృవీకరణ పత్రాలు జారీ చేసే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. సదరం క్యాంపు మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించే అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.అహ్మద్‌ఖాన్ హర్షం ప్రకటించారు.

## క్రీడాభిమానులను అలరించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పట్టణంలోని యన్ జి కళాశాల మైదానంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ పి ఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా బుధవారం ఉత్సాహభరితంగా కొనసాగాయి.ఈ టోర్నమెంట్లో భాగంగా గుమ్ముల మోహన్ రెడ్డి బుర్రి శ్రీనివాస్ రెడ్డి రెండు టీంల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ ను తిలకించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో ఎంజి కళాశాలకు తరలివచ్చారు.రెండు టీంల మధ్య టోర్నమెంట్ జరుగుతున్నంత సేపు ఈలలు, కేకలతో క్రీడాభిమానులు ఉత్సాహంగా గడిపారు. కెప్టెన్‌లు గుమ్ముల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు బ్యాటింగ్ వెళ్ళినప్పుడు, బౌలింగ్ చేసినప్పుడు జిఎంఆర్, బి ఎస్ ఆర్, అంటూ నినాదాలతో ఎన్జీ కళాశాల ప్రాంగణమంతా మార్మోగింది.రెండు టీంల క్యాప్టెన్లు, క్రీడాకారులు అక్కడికి వచ్చిన వారినంత తమ ఆటతో ఎంతో ఉత్సాహపరిచారు.ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో జిఎంఆర్ 11 జట్టు బి ఎస్ ఆర్ 11 జట్టుపై ఆరు పరుగుల తేడాతో గెలుపొందింది.అనంతరం రన్నర్ గా నిలిచిన బి ఎస్ ఆర్ 11 టీం కు మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డిలు షీల్డ్, నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ప్రదీప్ నాయక్, శ్యాంసుందర్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, బోనగిరి ప్రభాకర్, ఆలకుంట్ల మోహన్ బాబు,మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సయ్యద్ సమద్, ఇబ్రహీం, కరుణాకర్ రెడ్డి, బషీర్, బొజ్జ శంకర్, సమీ, పాలకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జేతురాం తండా అభివృద్ధికి ఎమ్మెల్యే భరోసా



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని జేతురాం తండా గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్, పాలకవర్గం వార్డు సభ్యులు భూక్య శ్రీనివాస్ నాయక్, నునావత్ మంజుల రవి నాయక్, భూక్య నరేందర్ నాయక్, భూక్య బద్రి, బనోత్ విజయలు ఎమ్మెల్యే నివాసంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వం కలిసిన నేపథ్యంలో పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జేతురాం తండా గ్రామ అభివృద్ధికి నా యొక్క పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నూనావత్ బాలు నాయక్, మహేందర్, భాస్కర్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని జంకుతండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన మెరావత్ చినధనమ్మను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంకుతండా గ్రామపంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. కొత్త సర్పంచ్‌లు గ్రామాల్లో పేరుకపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెరావత్ దాస్యనాయక్ పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ రిజర్వేషన్ల పెంపుకై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం తెలంగాణ బీసీ ఎంపీలు పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల కోసం గళమెత్తాలని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బీసీ బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మద్దతు పలకాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో అన్ని పార్టీలు జనాభాలో 56శాతంకు పైగా ఉన్న బీసీలను మోసం చేస్తున్నాయని, అసెంబ్లీలో చట్టం చేసినప్పుడు అన్ని పార్టీలు మద్దతు పలికి చివరికి రిజ్వేషన్లు పెంచకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతు కోశారని అన్నారు. తెలంగాణ బీసీ ఎంపీలు పార్లమెంట్‌లో బీసీ బిల్లు కోసం గళమెత్తాలన్నారు. కార్యక్రమంలో వేముల రామకృష్ణ, భాస్కర్, వీరస్వామి, శ్రీనివాసచారి, రాజేశ్వరి, వెంకటమ్మ, రాజుగౌడ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. మొదట వాసన పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, కుంకుమార్చన, భజన కార్యక్రమాలను సూర్యాపేట వారిచే జరిపించారు. స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నూతన సర్పంచ్ బింగి కృష్ణమూర్తి రజిత, కీర్తి వెంకటేశ్వర్లు విజయ, బొల్లం సైదులు మాధవి, కుంభం కృష్ణమూర్తి శ్రీవాణి, తదితర భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## కాంగ్రెస్ అభ్యర్థులకు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక గ్రామాల్లో విజయ దంకా మోగించిన కాంగ్రెస్ అభ్యర్థులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్గా ఎన్నికైన వారికి యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన ఈ విజయం ప్రజాపాలనకు నిదర్శనమని అన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం




**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రానికి చెందిన దుబ్బ సాయి శ్రీ వర్షిత్ ఈ ఏడాది విద్యా సంవత్సరం 2025 వృత్తి విద్య కోర్సు (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్)లో 1000/991 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన సందర్భంగా బుధవారం వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని నల్లగొండ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దైద కృష్ణా రెడ్డి విద్యార్థికి శాలువాతో సన్మానించి అభినందించారు. పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట పెరిక రాంబాబు,నరసింహ ఉన్నారు.మున్ముందు కూడా విద్యార్థికి పై చదువులకు ఏ అవసరం వచ్చినా కృష్ణారెడ్డి ముందు ఉంటాడని హామీ ఇచ్చారు.

## 19న ఉపసర్పంచ్ ఎన్నిక

**ప్రజాపక్షం/నార్కట్పల్లి:** మొదటి దశలో జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన గ్రామపంచాయతీ లలో ఉప సర్పంచ్ ల ఎన్నిక ఈ నెల 19 న స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల స్టేజ్ 2 అధికారి, ఎంపీడీఓ ఉమేష్ కుమార్ తెలిపారు. మండలంలోని నార్కట్ పల్లి, మంద్ర గ్రామాలలో ఈ ఎన్నిక జరుగునని తెలిపారు.

## విద్యార్థికి చేయూత

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ బీసీ గురుకుల కళాశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ద్వారా తెలుసుకున్న రాష్ట్ర బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు మానవతా హృదయంతో స్పందించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్య చికిత్స పొందలేకపోతున్న విద్యార్థికి ఆయన తక్షణమే చేయూతనందించారు. విద్యార్థి ఆరోగ్యం ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్న సైదులు, అవసరమైన వైద్య ఖర్చులకు రూ.50,665ల నగదును విద్యార్థి తల్లిదండ్రులకు సహకారం అందించడంతో పాటు ధైర్యం చెప్పి అండగా నిలిచారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు తమ బాధ్యత అని ప్రిన్సిపాల్ రవి కుమార్అన్నారు.కార్యదర్శి సైదులు చేసిన సహాయం విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది నుంచి ప్రశంసలు అందుకుంటోంది.





## వెబ్ కాస్టింగ్ ద్వారా ఓట్ల లెక్కింపు పర్యవేక్షణ

**ప్రజాపక్షం/నల్లగొండ:** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా బుధవారం దేవరకొండ డివిజన్లో నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కోర్ర లక్ష్మి ,జోన్ 6 డి ఐ జి, ఎల్. ఎస్ చౌహాన్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్లు దేవరకొండ సమీపంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆర్వోలకు, కౌంటింగ్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా సమస్యాత్మక కౌంటింగ్ కెనాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి డిఐజి, జిల్లా ఎస్పీ లు ప్రత్యక్షంగా ఆయా కేంద్రాలకు వెళ్లి ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసి ఈఓ శ్రీనివాసరావు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికల ప్రభావం

### బస్సు సౌకర్యం కలిగిన ప్రైవేట్ పాఠశాలలకు బలవంతపు సెలవు..
### ఎలక్షన్ విధుల్లో స్కూల్ బస్సులు..
### విద్యార్థుల చదువుపై ప్రభావం



**ప్రజాపక్షం /నందికొండ:** పంచాయతీ ఎన్నికల నిర్వహణ పేరిట విద్యార్థుల విద్యపై భారంగా మారిన పరిస్థితులు నాగార్జునసాగర్ లో కనిపిస్తున్నాయి. బస్సు సౌకర్యం కలిగిన ప్రైవేట్ పాఠశాలలు ఒక్కసారిగా రెండు రోజులు మూతపడటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ బస్సులను ఎన్నికల విధులకు వినియోగించడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా విద్యాశాఖ పాఠశాలలకు సెలవులు ప్రకటించడం విమర్శలకు దారితీస్తోంది.ఎన్నికలు ప్రజాస్వామ్యానికి అవసరమైనవే అయినా, విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టి నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పాఠశాలలు నడిచే రోజుల్లోనే బస్సులను ఎలక్షన్ విధులకు వినియోగించడం పట్ల చదువుకు అంతరాయం ఏర్పడుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా పరీక్షల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో అసలు నాగార్జున సాగర్ కు సంబంధం లేని ఎక్కడో జరిగే పంచాయతీ ఎన్నికలకుకేవలం బస్సు సౌకర్యం కలిగిన ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించడం విద్యార్థులపై అదనపు ఒత్తిడిని పెంచుతోందని విద్యావేత్తలు అభిప్రాయాన్ని తెలుపుతున్నారు . ప్రభుత్వ పాఠశాలలు కొనసాగిస్తూ ప్రైవేట్ పాఠశాలలపై ఈ నిర్ణయం ప్రత్యక్ష ప్రభావం చూపుతుండడం సమానత్వంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాల కోసం ఎన్నికల కమిషన్ ప్రత్యామ్నాయ వనరులను వినియోగించకుండా నేరుగా స్కూల్ బస్సులను తీసుకోవడం ఎంతవరకు సమంజసం అనే చర్చ సాగుతోంది. ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా విద్యాశాఖ, ఎన్నికల అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తల్లిదండ్రులు విద్యా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## సీనియర్ సిటిజన్లకు లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి న డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీస్, లీగల్ ఎయిడ్ క్లినిక్ ను బుధవారం నల్లగొండలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సిల్ నిమ్మల భీమర్జున్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల హక్కులు, పోషణ హక్కుల చట్టం, ఆస్తి వివాదాలకు సంబంధించిన న్యాయ పరమైన అంశాలు, సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు గురించి వివరించారు. వృద్ధులు తమ హక్కుల పరిరక్షణకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 15100 టోల్ ఫ్రీ లీగల్ హెల్ప్ లైన్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. అవసరమైన వారికి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పూర్తి స్థాయి న్యాయ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి,ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి , సీనియర్ సిటిజన్ కమిటీ ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, సముద్రాల మల్లికార్జున్ పలువురు సీనియర్ సిటిజన్లు, పారా లీగల్ వాలంటీర్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 18వ పడి అభిషేక పూజ మహోత్సవం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల ప్రగతి కళాశాల సమీపంలో ఉన్న మిట్టపల్లి వాస్తవ్ స్వామి నివాసంలో బుధవారం 18వ పడి అభిషేక పూజా మహోత్సవాలను గురు స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మెట్ల పడిపూజను భక్తిశ్రద్ధలతో హరిహరపుత్ర అయ్యప్ప నామస్మరణతో వేదమంత్రోచరణాల నడుమ గురుస్వాములు పూజలు చేశారు. అంతకుముందు అయ్యప్ప మూలవిరాట్ కు పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాద అన్నదాన వితరణ చేశారు. మేడం విశ్వ ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు పడిపూజను ప్రత్యేక పూజలు నిర్వహించగా, నిర్వాహకులు మిట్టపల్లి జనార్ధన్ సువర్ణ, మిట్టపల్లి వాస్తవ్ సంతోషి, మిట్టపల్లి వసంత్ వర్షిత్, శ్రీ రామకోటి స్తూప దేవాలయం చైర్మన్ ఓరు గంటి పరమేశ, అయ్యప్ప స్వాములు బండారు వెంకన్న, మురారి శెట్టి శంకర్,భక్తులు రేపాల భద్రాద్రి, శివ కోటి నెహ్రూ, యామా మురళి, కోటగిరి రామకృష్ణ, వీ రేలి సతీష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్లో మేన కోడలు, నాగాయపల్లిలో మేనమామకు ఉప సర్పంచ్ పదవి





**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఇటీవల జరిగిన మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో వెలువడిన ఫలితాల్లో అటు మేనమామ, ఇటు మేనకోడలు ఇద్దరు కూడా ఉప సర్పంచ్లుగా ఎన్నికయ్యి జనాకర్షితులయ్యారు. వివరాల్లోకి వెళ్ళితే యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో జరిగిన ఎన్నికల్లో నాగాయిపల్లి తండాలో లోక్య నాయక్ను నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఉపసర్పంచ్గా ఎన్నుకున్నారు. మండలంలోని చిన్న లక్ష్మాపూర్ గ్రామం పొట్టిమర్రి తండాకు చెందిన మూడవత్ పార్వతి చిన్న నాయక్ను గ్రామ పాలకవర్గం ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఉప సర్పంచ్గా ఎన్నుకున్నారు. కాగా ఒకే కుటుంబానికి చెందిన మేన మామ, మేన కోడలు, ఇద్దరికీ ఉప సర్పంచ్ పదవి రావడంతో అటు బంధువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఈసారి ఎన్నికలు హోరాహోరీగా కొనసాగాయి. ఎన్నికల్లో గెలుపొందిన వారిని పలువురు అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/మోతె :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన పల్లెల నవీన్ మృతి చెంద డంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని సహృదయంతో మోతె గ్రామ నివాసి అయిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పగడాల గిరిధర్ రెడ్డి సుమారు రూ.50 వేలు ఆర్థిక సహాయం నూతనంగా గ్రామ సర్పంచ్గా ఎన్నికైన దోసపాటి అనురాధ చేతుల మీదుగా మృతుని భార్య పల్లెల నందినికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి, గడ్డం రాంరెడ్డి, రంగయ్య, యల్లయ్య, రాము, నరేష్, నారాయణ, ఉపేందర్, నవీన్ పాల్గొన్నారు.



# డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో లాభదాయక వరిసాగు

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలో సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డ్రోన్ ద్వారా వరి విత్తనాల వెదజల్లే ప్రక్రియను ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు, పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునికి పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి భరత్ మాట్లాడుతూ డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని, దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈవిధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షించి, ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి శివ, ఏడిఏ తాతా రావు, శంకర్, సోంపల్లి గ్రామానికి చెందిన అధికారులు, సిబ్బంది, సుమారు 80 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు పరిసమాప్తం

**- మొత్తంగా 78.74 శాతం నమోదు**

**- అంతా ప్రశాంతం**

**- తుది విడతలో 84.67 శాతం పోలింగ్**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికల హడావిడి పరి సమాప్తమైంది. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. తొలివిడత ఈనెల 11వ తేదిన నిర్వహించగా, మలి విడత 14వ తేది, తుది విడత బుధవారం 17వ తేది నాడు జరిగాయి. మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్ని చర్యలు తీసుకోగా, ఎస్పి నేతృత్వంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. నూతనంగా ఎంపికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈనెల 22న పదవీబాధ్యతలు స్వీకరించనున్నారు.

**జిల్లా మొత్తంగా 78.74 శాతం :**

స్థానిక సమరానికి సంబంధించి ఇప్పటి వరకు జరిగిన మూడు విడతల్లో మొత్తం 78.74 శాతం ఓట్లు పోలయ్యాయి. జిల్లాలోని భద్రాచలం, కొత్తగూడెం డివిజన్లలో 630539 మంది ఓటర్లు ఉండగా, 492527 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. జిలాల్లో అత్యల్పంగా భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో 71.79 శాతం ఓటింగ్ నమోదైంది. అదే విధంగా మండలాల వారీగా చూస్తే అత్యధిక ఓట్లు ఉన్న భద్రాచలం మండలంలో 48.87 శాతం అత్యల్ప ఓటింగ్ నమోదైంది.

**3వ విడతలో మండలాల వారీగా పోలైన ఓట్ల వివరాలు, శాతం**

| | | |
|---|---|---|
| 1 ఆళ్లపల్లి | 88.09 శాతం | 8205 (9314) |
| 2 గుండాల | 86.25 శాతం | 10429 (12092) |
| 3 జూలూరుపాడు | 88.71 శాతం | 21700 (24462) |
| 4 లక్ష్మీ దేవిపల్లి | 80.86 శాతం | 24913 (30811) |
| 5. సుజాతనగర్ | 89.32 శాతం | 12146 (13598) |
| 6. టేకులపల్లి | 86.47 శాతం | 36376 (42068) |
| 7 ఇల్లెందు | 80.65 శాతం | 34461 (42729) |
| **మొత్తం** | **84.67 శాతం** | **148230(175074)** |

**తుది విడతలో 84.67 శాతం...**

మూడో విడత ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని ఆళ్లపల్లి, గుండాల జూలురుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, టేకులపల్లి, ఇల్లెందు మండలాల్లో జరగగా మొత్తం 84.67 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 175074 ఓట్లు ఉండగా, 148230 ఓట్లు పోలయ్యాయి.

# సుజాతనగర్ మండలంలో పోలింగ్ ప్రశాంతం

**మూడు స్థానాల్లో సత్తా చాటిన సిపిఐ**



**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ మండలంలో గురువారం మూడో విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 13 గ్రామపంచాయతీలుగాను టు ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం కాగా మండలంలో మొత్తం 110 వార్డులకు గాను 30 వార్డులు ఏకగ్రీవం కాగా 80 వార్డులకు 12 గ్రామ పంచాయతీలకు గురువారం ఓటింగ్ జరిగింది. 102 పోలింగ్ స్టేషన్లో 13,598 మంది ఓటర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ప్రారంభమైన పోలింగ్ 9 గంటలకు 28,2శాతం పోలింగ్ నమోదయింది. 11 గంటలకు 70.3 పోలింగ్ నమోదు అయింది. మధ్యాహ్నం ఒంటిగంటకు 89% పోలింగ్ నమోదయింది. మొత్తం 12,146 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో పురుషులు 6,028 ఉండగా, మహిళలు 6,117 మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లు వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సందడి నెలకొంది. నాయకులతో పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు వాహనాలు, ప్రజలు గుంపులుగా ఉండకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుం చి రాజకీయ నాయకుల్లో ఉత్కంఠ మొదలైంది. ఎవరు గెలుస్తారని అంచనాలపై ఎ దురు చూశారు. సీతంపేట సిపిఐ సర్పంచ్ గరిక ఉపేందర్, కోయగూడెం సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా మాలత్ రామనాథం గెలుపొందగా సిపిఐ స్థానాన్ని టూ ఇంక్లైన్ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా సిపిఐ కైవసం చేసుకోవడంతో మండలంలో సిపిఐ మూడు స్థానాలని దక్కించుకుంది. రాఘవపురం గరిక సీతామహాలక్ష్మి, గరీబ్ పేట పూసం దివ్య తేజ, సర్వారం భూక్య సునీత, కొత్త అంజనాపురం, వజ్జా రామారావు, పాత అంజనాపురం ఎట్టి నిర్మల సింగభూపాలెం కిన్నెర వెంకన్న, జామల తండా శారద, మాల బంజర నాగలక్ష్మి, స్టేషన్ బేతంపూడి శ్రీకాంత్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందగా మొత్తం తొమ్మిది స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో సుజాతనగర్ ఎస్ఐ మాలోతు రమాదేవి బందోబస్తు నిర్వహించారు.

# మూడవ విడత ప్రశాంతం

**-88.84 శాతం పోలింగ్ నమోదు**

**-తల్లాడలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడవ విడతలో ఏడు మండలాల పరిధిలోని 168 గ్రామ పంచాయతీలకు, 1372 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా మొత్తం 88.84 శాతం పోలింగ్ నమోదైంది. ఏన్కూరు మండలంలో 89.50 శాతం, కల్లూరు మండలంలో 90.72 శాతం, పెనుబల్లి మండలంలో 88.98 శాతం, సత్తుపల్లి మండలంలో 87.36 శాతం, తల్లాడ మండలంలో 88.14 శాతం, వేంసూరు మండలంలో 90.63 శాతం పోలింగ్ నమోదైంది. మూడవ విడతలో 2,43,983 మంది ఓటర్లకు గాను 2,16,765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తల్లాడ మండలం పినపాక జెడ్పిహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో బందోబస్తును అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు. కల్లూరు, తల్లాడ, వియం బంజర మండలాల్లో పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డిసిపి ప్రసాదరావు సందర్శించా రు. పోలింగ్ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జనం మెచ్చారు.. జేజేలు పలికారు...

**అఖిలపక్షాన్ని ఢీ కొట్టిన స్వతంత్ర అభ్యర్థి**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామ ఓటర్లు మరొక్కసారి ఆలోచన చేసి ఇతరులకు అవకాశం ఇవ్వకుండా, అభ్యర్థుల అనుమానానికి తావు లేకుండా, కక్షలకు, ఘర్షణలకు వెళ్లకుండా జనం మెచ్చి ఉంగరం గుర్తు స్వతంత్ర అభ్యర్థి ఆంగోతు రామారావుకి జేజేలు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడం గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలలో భాగంగా మండలం లోని వెంగన్నపాలెం గ్రామ పంచాయతీకి 17న ఎన్నికలు జరగగా అధికార పార్టీ, అఖిల పక్షం బలపరిచిన అభ్యర్థి ఎదల్లపల్లి కళావతి, స్వతంత్ర అభ్యర్థి ఆంగోతు రామారావు లు ఇద్దరు పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచి గ్రామ ప్రజల వద్దకు తమ యొక్క అదృష్టాన్ని వెంగన్నపాలెం గ్రామ ఓటర్లు ఓక్కసారి ఆలోచన చేసి ఇతరులకు అవకాశం ఇవ్వకుండా అభ్యర్థుల అనుమానానికి తావు లేకుంటా, కక్షలకు, ఘర్షణలకు వెళ్లకుండా జనం మెచ్చి ఆంగోతు రామారావు వైపే జేజేలు పలికారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని పొంగులేటిని కలిసిన ఖమ్మం జిల్లా డిడియన్ అర్చక సంఘం



**ప్రజాపక్షం/కూసుమంచి:** మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ ఆధ్వర్యంలో డిడియన్ అర్చకుల బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 7వేల మంది దూప దీప నైవేద్యం అర్చకులకు ఉద్యోగ భద్రత కలిపించేలా చట్ట సవరణ చేయాలని వినతి పత్రంలో కోరారు. అర్చకులకు ఆరోగ్య భీమా కల్పించి అర్చక కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హత పొందిన దేవాలయాలకు దూప దీప నైవేద్యాలు అందించాలని కోరారు. గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, సుమారు 2626 మంది అర్చకులకు వెంటనే వేతనాలు విడుదల అయే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవజ్జల ప్రసాద్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు, వివిధ మండలాల అధ్యక్షులు కెఆర్‌కె శాస్త్రీ, స్వామినాథన్, బి రవికుమార్ శర్మ, మండల కార్యదర్శులు ఎన్ ఉదయ్ శర్మ, బి ఉమేష్ శర్మ, అర్చకులు డి నవీన్, సంగమేశ్వర ప్రసాద్ శర్మ, సుందర్ కుమార్ చార్యులు, బి రామకృష్ణ శర్మ, బి రాధాకృష్ణ శాస్త్రి, రంగబాలాజీ, అప్పలచార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, చిలుకూరి నాగమూర్తి, నరేంద్ర చారి, తదితర అర్చకులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో 87.36 శాతం పోలింగ్ నమోదు

**-27,731 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు..**

**-పురుషులు 14,389, మహిళలు 13,342**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండలంలో బుధవారం నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో 87.36 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 28,371 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఇందులో మహిళలు 14,689 పురుషులు 13,,681మంది ఉన్నారు.. మధ్యాహ్నం గం.1.00 వరకు పోలింగ్ సాగింది.. మొత్తం 21 పంచాయతీలకు గానూ మూడు పంచాయతీలు రామానగరం, రామగోవిందా పురం, నారాయణపురం పంచాయతీలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఏకగ్రీవమైన సంగతి తెలిసిందే.. ఎన్నిక జరిగిన 18 పంచాయతీల్లో మెజార్టీ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది..